


# వర్షం

## సామ రామచంద్రారెడ్డి

చినుకు కురిసింది. ఆ చినుకుకు మరి కొన్ని చినుకులు తోడై క్రమంగా జల్లులుగా మారి వర్షం ఉధృతమయింది. ఆకాశం నుండి భూమికి తెల్లని దారాల వంతెన నిర్మించినట్లుగా వుంది ఆ దృశ్యం.

అది తెల్లవారుజాము. సూర్యుడు రోజులా ఉదయించడానికి ఇంకా గంట సమయం వుంది. ఆకాశంలో నల్లటి మేఘాలు ముసురుకుంటున్నాయి. గాలి విసురుగా వస్తున్నది. మేఘాల ఘర్షణ వల్ల మెరిసిన మెరుపు తాలూకు వెలుగులో ఒక అందమైన మేడ, దానికి ఎదురుగా చిన్న పెంకుటిల్లు స్పష్టంగా కనిపించాయి.

దిక్కులు పిక్కటిల్లేట్లు ఉరిమింది ఆకాశం. భూదేవి నుదుట కుంకుమ బొట్టు అలంకరించినట్లు ఒక వర్షపు

### పెంకుటిల్లులో దృశ్యం

ఆకాశాన మెరిసే మెరుపుల కాంతి లో పెంకుటింటిలోని వస్తువులు స్పష్టంగా కనిపించసాగాయి. నులకమంచం, బట్టలు వేసిన దండెం, బోర్లించిన పాత్రలు ఆ వెలుగులో వికృతంగా దర్శనమిచ్చాయి.

ఆ నులక మంచంపై ఒళ్ళు తెలియకుండా నిద్రిస్తోన్న ఒక పడుచు జంటపై వెలుతురు పడింది. ఒకరినొకరు పెనవేసుకుని గాఢనిద్రలో వున్నారు ఆ దంపతులు. వర్షానికి ఇల్లు కురియసాగింది. పెంకుల మధ్యనుండి వర్షపుధారలు ఆ ఇంటిలోని ప్రతి ప్రదేశాన్ని తడుపుతున్నాయి.

ముఖంపై చినుకుల స్పర్శ చల్లగా తగలడంతో ఆమెకు మెలకువ వచ్చింది. బద్ధకంగా కళ్ళు తెరిచింది. వర్షం వస్తుందని గ్రహించి లేచి కూర్చుంది. కిటికీగుండా బయటకు చూసింది. వర్షం ఉధృతంగా కురుస్తోంది. ఏనుగు తొండాల్తో పోసినట్లుంది ఆ దృశ్యం. భయమేసింది ఆమెకు. ప్రక్కనే గాఢనిద్రలో వున్న తన భర్తని చేతులతో తట్టుతూ ''ఏమయ్యా, లే, ఇల్లు కురుస్తోంది'' అన్నది.

అతను బద్ధకంగా కళ్ళువిప్పి 'ఏంటి రాజ్యం' నిద్రమత్తుగా అన్నాడు.

''లేలే, ఇల్లు చూడు ఎలా కురుస్తుందో, వర్షం ఎలా వస్తుందో'' చెప్పింది గాబరాగా.

ఉండనా, ఊడనా అన్నట్లు వున్న గడియ విరగ్గానే వేగంగా తెరుచుకున్న కిటికీలోంచి వర్షపు జల్లు విసురుగా కొట్టింది. పదునైన కత్తిలా చల్లగాలి వారిని తాకింది. ఆ చలికి ఒక్కసారి ఇద్దరు వణికిపోయారు.

'పాడు వర్షం' తిట్టుకొంది రాజ్యం. వర్షమొస్తే తమ ఇల్లు ఏవిధంగా వుంటుందో వారిద్దరికీ బాగా తెలుసు. ఆ విషయాన్ని ప్రస్తుతం ఆ ఇల్లు నిరూపిస్తోంది. ఆ ఇంట్లో వున్న రెండు గదులలో కురవని నెలవంటూ దాదాపు లేదు. ప్రతి ప్రదేశాన్ని వర్షపు ధారలు తడుపుతున్నాయి.

ఆ దంపతులు లేచి నులకమంచం ఎత్తి తడవని ప్రదేశంలో వేశారు. బట్టలు మొదలైన వాటిని కురవని ప్రదేశాల్లో భద్రపరిచారు. పాత్రలపై మూతలు పెట్టారు. ముఖ్యమైన వాటిని కురవని ప్రదేశాల్లో సర్దేసరికి ఇద్దరూ తడిసి ముద్దయ్యారు.

తమ ఒంటిమీద దుస్తులు తడిసిపోవడం వల్ల ఇద్దరికీ చలివేయసాగింది.



రాజ్యం చలికి తాళలేక వణికిపోసాగింది. చీరెను విప్పి పిండింది. ఆ చీరని ప్రక్కన పెట్టింది. లంగా జాకెట్టులతో వున్న ఆమె పొడి బట్టల కోసం బట్టల మూటల్లో వెదకసాగింది వంగి. ఆమె వక్షం బరువుగా కదులుతోంది లయబద్ధంగా. వంగినప్పుడు ఆమె పొట్టమీద ముడుతలు అందంగా వున్నాయి. బట్టల మూట లోంచి పొడి చీరను, జాకెట్టు, లోలంగాను తీసుకొంది.

''మావా, కాస్త కళ్ళు మూసుకో. బట్టలు మార్చుకోవాలి'' కోరింది భర్తని.

''నాముందు నీకు సిగ్గేమిటి?'' నవ్వుతూ చెప్పాడు అతను.

భర్తముందు దుస్తులు మార్చుకోవడానికి సిగ్గేసినా తప్పనిసరై, బిడియాన్ని పక్కకు నెట్టింది.

తన భార్యనే గమనిస్తోన్న అతనిలో ఏదో తెలియని కొత్త భావం. మంచి మధువును తాగినపుడు మనసుకు ఎలాంటి మత్తు కలుగుతుందో, ఆవిధంగా అతని మనసుకు అనుభూతి కలిగింది.

వర్షం వెలిసిన తర్వాత నల్లరేగడి నేలలో కనబడే అందం ఆమెలో కనపడింది. కోలముఖం, కోటేరు లాంటి నాసిక, గుండ్రని భుజాల వంపు, ఘనమైన స్తనాలు, నడుంక్రింది వంపు, దీపం వెలుతురులో అతనికి గోచరమై అతని మనసుని పరవశపరిచి, తనువును కొలిమిలా చేశాయి.

పొడి దుస్తులు ధరించడం వల్ల ఆమెలో అంతకు ముందున్న చిరాకు పోయి హాయిగా అన్పించింది. అతను కూడా తడి దుస్తులు విడిచి పొడి దుస్తులు ధరించాడు.

ఇద్దరూ నులక మంచంపై కూర్చుని ఆ నేలపై ప్రవహిస్తోన్న నీళ్ళను చూస్తున్నారు. ఇద్దరి మధ్య మౌనం పరుచుకుంది. కిటికీలోంచి వీస్తున్న చల్లగాలికి, పొడి బట్టలు ధరించినా ప్రయోజనం లేకపోయింది. చలివేయసాగింది ఇద్దరికీ.

అతని శరీరం దీపం బుడ్డి వెలుతురులో నల్లగా మెరుస్తోంది. ఆమె వెన్నెల్లో నల్లగులాబిలా వుంది.

వర్షం వల్ల, నల్లని మబ్బులు ఆకాశం నిండా వుండడం వల్ల వాతావరణం ఇంకా చీకటిగానే వుంది. మెరుపు వెలుతురులో ఆమె మొహం ప్రకాశించసాగింది. వర్షపు చినుకుల చప్పుడు వారిద్దరి మధ్య పేరుకొన్న మౌనానికి నేపథ్య సంగీతంలా వినిపిస్తోంది.

చలికి తట్టుకోలేక, ఇద్దరూ ఒకరినొకరు తమ మధ్య గాలి దూరనంత దగ్గరగా జరిగారు, అప్రయత్నగా. ఒకరి స్పర్శ మరొకరిలో తమకాన్ని తట్టి లేపింది. అతను ఆమెను బలంగా కౌగిలించుకున్నాడు. అతని ఉక్కు కౌగిలిలో ఆమె వుక్కిరిబిక్కిరవసాగింది. అతని ముఖాన్ని బలంగా అదుముకుంది. ఎడారిలోని వెచ్చదనం అతని ముఖానికి దొరికింది. అతని పెదవుల స్పర్శ ఆమె శరీరంపై ఎక్కడెక్కడో తగిలి ఆమె శరీరాన్ని రెచ్చగొట్టింది.

ఎంతో ఉధృతంగా కురుస్తోన్న వర్షం సైతం సిగ్గుపడింది. దీపం సైతం సిగ్గుపడి ఆరిపోయింది.

''సారా సీసా ఎక్కడ పెట్టావు''

''ఆ గూట్లో పెట్టాను'' చెప్పింది. అతను కింద పడ్డ లుంగీని కట్టుకుని లేచివెళ్ళి సారాసీసా తెచ్చుకున్నాడు. సారాను సీసాతోనే రెండు గుక్కలు తాగాడు.

''ఈ ముసురుకి, చలికి సారాసుక్క కడుపులో పడితే నా సామిరంగా మస్తు మజాగా వుంటాది'' చెప్పాడు.

''నువ్వూ రెండు గుక్కలు తాగవే''

''చీచీ'' నిరాకరించింది ఆమె.

వర్షం చినుకుల చప్పుడు వింటూ చలిగాలిని ఆస్వాదిస్తూ ఒక్కొక్క గుక్క సారా తాగుతూ ఆనందిస్తున్నాడు. రాజ్యం మొగుడి వీపుపై చేతి వేళ్ళతో ముగ్గు వేయసాగింది. ఇదేమి పట్టని వర్షం ధారాపాతంగా కురుస్తూనే వుంది.

**మేడలోని దృశ్యం:**

పెంకుటిల్లుకి ఎదురుగా ఒక రెండంతస్తుల అందమైన మేడ వుంది. అదే ప్రభాతం. అదే వర్షం. అదే నీరవం.

ఆ ఇంటిలో అందమైన బెడ్‌రూమ్‌లో నిద్రిస్తోంది ఒక జంట. ఆదమరచి నిద్రపోతున్నారు ఆ దంపతులు.

ఎక్కడో పిడుగు పడినట్లయింది. ఆ శబ్దానికి అతనికి మెలకువ వచ్చింది. నిద్రమత్తులో కళ్ళు తెరిచాడు. తన చేతిని చాచి బెడ్ పక్కనే వున్న స్విచ్‌నొక్కాడు. మరుక్షణం తెల్లటి వెలుతురు పున్నమి లాంటి వెన్నెల్లా ఆ గదిలో పర్చుకుంది. ప్రక్కనే వున్న గడియారం కేసి చూశాడు. సమయం 5 గంటలను సూచిస్తోంది ఆ గడియారం.

వెలుతురు తన వదనంపై పడగానే అతని

## మల్లికకు కొత్తగురువు

మల్లికా షెరావత్, రేఖ ఇద్దరూ ఇప్పుడు మంచి స్నేహితులు. మల్లిక నేటితరం సెక్స్‌బాంబ్. ఇక రేఖ గురించి కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు. ఒక తరాన్ని అలా వూపి పడేసింది. వీళ్లిద్దరు ఇప్పుడు 'బచ్‌కె రెహనారే' అనే సినిమాలో కలిసి నటిస్తున్నారు. ఇది ఒక ఇంగ్లీష్ సినిమాకి అనుకరణ. అందులో తల్లీకూతుళ్ల పాత్రలను మల్లికా, రేఖా వేస్తున్నారు. అయితే మల్లికాకు తల్లిగా వేయడానికి రేఖ ఒప్పుకోకపోవడంతో ఆమె పాత్రను మేనత్తగా మార్చారు. ఈ సినిమా షూటింగ్‌లో మల్లికకి ఎన్నో పాఠాలు నేర్పిందట రేఖ. బాడీ లాంగ్వేజ్‌లో సెక్సీతనం వుండాలే తప్ప, బట్టలిప్పడం వల్ల ప్రయోజనం లేదనేది మొదటి పాఠమట!

పక్కనే నిద్రిస్తోన్న ఆమెకు మెలకువ వచ్చింది.

'గుడ్‌మార్నింగ్ డార్లింగ్' చెప్పాడు ఆమె చెంపపై ముద్దు పెట్టుకొని.

నిద్రకళ్ళతో ఆహ్లాదంగా నవ్వుతూ 'గుడ్‌మార్నింగ్' చెప్పింది. ఆ వెలుతురులో ఆమె మొహం ఎంతో అందంగా వుంది.

వారిద్దరూ పడుకున్న వాటర్‌బెడ్ పింక్ రంగులో మెరిసిపోతోంది. వాటర్ బెడ్‌పై వున్న మంచు సముద్రం లాండి బెడ్‌షీట్ ఎంతో అరిస్టోక్రటిక్‌గా వుంది. ఆ గదిలోని ప్రతి వస్తువు ఖరీదైనదే. బెడ్ పక్కనే గ్లాస్ టీపాయ్‌పై వాటర్ జెగ్, గ్లాసులు, గదిలో వున్న వార్డ్‌రోబ్, షాండిలియర్, అన్ని అరిస్టోక్రటిక్‌గా వున్నాయి. డబ్బుతో అందాన్ని ఎలా అమర్చుకోవచ్చో ఆ గదిని చూస్తే తెలుస్తుంది. గదిలోని ఎయిర్ కండిషనర్ ఆ గది ఉష్ణోగ్రతని క్రమబద్ధం చేస్తున్నది.

అతను లేచి వెళ్ళి వెనిషియస్ బ్లైండ్స్ తెరిచాడు. చలిగాలి విసురుగా లోనికి వచ్చింది. గదిలోపలి కండిషన్డ్ చేయబడ్డ వెచ్చదనానికి, బయటనుంచి వీస్తోన్న చల్లగాలి కాంట్రాస్ట్‌గా వుంది.

వెనిషియస్ బ్లైండ్స్ సమీపాన కుర్చీ వేసుకుని అందులో కూర్చుని బయట కురిసే వర్షాన్ని చూడసాగాడు. వర్షం ఉధృతంగా కురుస్తోంది. సూర్యోదయానికి ముందుండే ప్రశాంతత, వర్షపు చినుకుల చప్పుడు, వీస్తోన్న చల్లగాలి, గది లోపలి వెచ్చదనం ఇవన్నీ కలిసి అతనికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి.

''ఏమిటి, వర్షాన్ని తదేకంగా చూస్తున్నారు'' ప్రశ్నించింది భర్తని చిరునవ్వుతో.

ఆమెకేసి చూశాడు. గులాబి రంగు నైటీలో ఆమె అప్పుడే విచ్చిన గులాబీలా వుంది. పున్నమి జాబిల్లి లాంటి వదనం, వెన్నెలలాంటి నవ్వుతో ప్రకాశిస్తున్న ఆమె ముఖం ఎంతో అందంగా కనిపించింది అతనికి. ఉదయం నిద్ర లేవగానే స్త్రీ అందం రెట్టింపు అవుతుందేమో. మల్లెపూల స్వచ్ఛత, మంచులోని నిర్మలత్వం ఆమె వదనంలో ప్రస్ఫుటంగా గోచరిస్తున్నాయి.

''ఏమిటండి శ్రీవారు, నన్నే చూస్తున్నారు?'' అడిగింది సింధుజ. ఆమె కంఠంలో చిలిపితనం.

''నీలో అందం రెట్టింపు అయితేనూ'' – అతను లేచి వెళ్ళి ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి ముద్దు పెట్టుకున్నాడు. నెమలి ఈకతో రాస్తున్నంత మృదువుగా ఆమె నుదుటిని, కనురెప్పలను, నాసికను, గడ్డాన్ని, కంఠాన్ని, భుజాలని చుంబించసాగాడు. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఆమె వంటిని వేడిగా తాకుతున్నాయి. తన శరీరంపై అతని పెదవుల స్పర్శ, అతని వేళ్ళు చేసే నృత్యం ఆమెని వివశురాలిని చేశాయి. ఆమె అతన్ని బలంగా తన శరీరంకేసి అదుముకుంది.

శరీరాలపై పొటమరించిన స్వేద బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నాయి.

'థాంక్స్ నివాస్' చెప్పింది సంతృప్తిగా సింధు. బయట వర్షపు చప్పుడు, సి.డిలోంచి వస్తున్న సంగీతం వింటూ అలాగే వుండిపోయారు. అయిదు నిమిషాల తర్వాత ట్రేలో రెండు కప్పులతో టీ, బిస్కట్స్‌తో పడక గదిలోనికి వచ్చింది. అతను డ్రెస్ చేసుకొని వున్నాడు అప్పటికే.

బిస్కట్స్, టీ కప్పు భర్తకి అందిస్తూ చెప్పింది. ''ఇలాంటి సమయంలో టీ తాగుతుంటే ఎంతో రిలాక్సింగ్‌గా వుంటుంది''.

''యస్ డియర్. కాని నాకు టీ అక్కర్లేదు సింధు'' చిరునవ్వుతో నిరాకరించాడు. లేచి వెళ్ళి అలమరాలోంచి ఒక అందమైన గాజుగ్లాసు బయటకు తీశాడు. విస్కీబాటిల్ అందుకున్నాడు. ఆ బాటిల్‌పై వున్న పేరు చదువుతూ 'సమ్‌థింగ్ స్పెషల్' అంటూ నవ్వాడు.

గ్లాసులో ఒక పెగ్ డ్రింక్ పోసుకున్నాడు. ఫ్రిజ్‌లోంచి ఐస్‌క్యూబ్స్ గ్లాసులోని ద్రవంలో వేసుకున్నాడు. కుర్చీలో రిలాక్సింగ్‌గా కూర్చుని వర్షాన్ని చూస్తూ, సి.డి. లోంచి సంగీతాన్ని వింటూ ఒక్కొక్క సిప్ చేసి భార్యవేపు చూశాడు.

ఆమె బెడ్‌పై కూర్చుని టీ తాగుతూ సంగీతాన్ని ఆస్వాదించసాగింది.

బయట చల్లదనం, విస్కీ వెచ్చదనం, తరంగాలుగా వినిపిస్తోన్న సంగీతం అతనికి ఎంతో రిలాక్సేషన్ ఇచ్చాయి.

ఈ సంగతులేవి పట్టని, బీద గొప్ప తారతమ్యాలేమి ఎరుగని వర్షం కురుస్తూనే వుంది ఇంకా. భూమి, లతలు, చెట్లు, మొదలైనవన్నీ వర్షాన్ని ఆస్వాదిస్తూనే వున్నాయి.

★


**BHAVISHYA EDUCATIONAL INSTITUTIONS**

D.No. 39-9-1, 4th Floor, Sailok Complex, Labbipet, M.G.Road, Vijayawada-10

Phones : 0866-5598816, Cell : 98491 43138

**OFF CAMPUS STUDY CENTRE, UGC, GOVT. OF INDIA, RECOGNISED UNIVERSITIES**

**CHANDRA SEKHAR AZAD UNIVERSITY OF AGRICULTURAL & TECHNOLOGY KANPUR - 208 002. (Uttar Pradesh)**

**PARA MEDICAL**

**Certificate Courses** 1Year
★MEDICAL LAB TECHNOLOGY.
★RADIO IMAGING TECHNOLOGY.

**Diploma Courses** 2Years
★PHYSIOTHERAPY, MLT, RIT, HOSPITAL MANAGEMENT NUTRITION & DIETETICS 2 Years

**Degree Courses**
★BPT (Physiotherapy) 4 Years
After 1yr. DPT to 2nd Year Admission,
After 2 Yrs DPT to 3rd Year Admission.
★B.Sc (Medical Laboratory Tech), 3 Years
After 1yr. DMLT to 2nd Year Admission,
After 2 Yrs DMLT to 3rd Year Admission.
★B.Sc (Radio Imaging Technology) 3 Years
After 1yr. DRIT to 2nd Year Admission,
After 2 Yrs DRIT to 3rd Year Admission.
★B.Sc (Bio Technology)
★M.Sc (Micro Biology)
★M.Sc (Bio Technology)

**M.J.P. ROHILKHAND UNIVERSITY, BAREILLY UTTAR PRADESH**

**PARA MEDICAL DIPLOMA COURSES :**
DPT, DOT, DMLT, DRIT, DHM, DR (OPT)

**DEGREE COURSES**
BPT (Bachelor of Physiotheraphy)
BMLT (Bachelor of Medical Lab Tech)
BRIT (Bachelor of Radio Imaging Tech)
BHM (Bachelor of Hospital Management)
BOPT (Bachelor of Optometry Tech)
BOT (Bachelor of Ocupational Therapy)

**ENGINEERING COURSES**
**Diplomas, B.Tech. M.Tech.**
Mechanical, aeronatical, Chemical, Civil, Electronics & Telecommunications, Marine.
(Lateral Entry to Diplomas and B.Tech.)

**PUNJAB TECHNICAL UNIVERSITY JALANDHAR**

**PARA MEDICAL DIPLOMA COURSES**
DMLT, DRIT, DOTT.

**DEGREE COURSES**
B.Sc.MLT., B.Sc.(Clinical Micro Biology) B.Sc.(Bio-Technology)

**PG COURSES**
M.Sc. (Medical Lab Tech.), M.Sc.(Bio-Tech) M.Sc.(Clinical Micro Biology)

**PG DIPLOMA COURSES**
PGD in Hospital Mgmt, PGD in MLT.

**HOTEL MANAGEMENT**
DHM & T, DHM & CT, B.Sc.HM & T, PGDHM & T, PGDT & T, PGDC&C, M.Sc.HM&T

**IT & MANAGEMENT COURSES**
DCA, BCA, BBA, B.Sc.I.T, MBA, MCA, M.Sc, I.T, PGDCA

MEHER